A1TV NEWS

APTEL 2023/16425

నేటి ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)
సెల్: 8121133006
9494220260

సంచిక :01 సంపుటి : 135 గురువారం డిసెంబర్ 07- 2023 పేజీలు 4. వేల :4 /

## తుఫానులో దెబ్బతిన్న
# ప్రతి రైతును ఆదుకుంటాం.

ఆంధ్ర ప్రగతి అమరావతి డిసెంబర్ 06:
తుఫానులో దెబ్బతిన్న ప్రతీ రైతును ఆదుకుంటాం, వెంటనే రైతుల దగ్గరకు వెళ్లాలని జిల్లా కలెక్టర్లకు సీఎం జగన్ ఆదేశాలు. ఏపీలో తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా తుపాను ఎఫెక్ట్, పునరావాస చర్యలు, నష్టం అంచనాలు తదితర అంశాలపై సీఎం జగన్ చర్చించారు. కాగా మిచౌంగ్ తుపాను వాయుగుండంగా బలహీనపడింది. ఇది మధ్యాహ్నానికి అల్పపీడనంగా బలహీనపడే అవకాశముంది. దీని ప్రభావంతో ఏపీలో వర్షాలు కొనసాగుతున్నాయి. మరో 24 గంటలపాటు కోస్తాంధ్ర, రాయలసీమతో పాటు తెలంగాణలోని పలు ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు కురవనున్నాయి. తుపాను ప్రభావంతో ఏపీలోని పలు ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. **మిగతాది 2లో...**

# సిమ్ కార్డుల జారీకి సంబంధించి కొత్త రూల్ అమల్లోకి రానుంది.

ఆంధ్ర ప్రగతి అమరావతి డిసెంబర్ 06:
ఇప్పటి వరకు అనుసరిస్తున్న పేపర్ ఆధారిత కేవైసీ వెరిఫికేషన్ విధానాన్ని టెలికాం విభాగం నిలిపివేసింది. దీని స్థానే జనవరి 1 నుంచి డిజిటల్ వెరిఫికేషన్‌ను తీసుకొస్తోంది. దీనిపట్ల ఎయిర్‌టెల్, జియో, వొడాఫోన్ ఐడియా కంపెనీలు సంతోషం వ్యక్తంచేస్తున్నాయి. దీనివల్ల సిమ్ కార్డుల మోసాలను సైతం అరికట్టొచ్చని కేంద్రం భావిస్తోంది.
ప్రస్తుతం సిమ్ కార్డుల జారీకి ఫారం నింపాల్సి ఉంటుంది. దీనికి గుర్తింపు పత్రాలు, ఫొటోలు జత చేయాలి. కొన్ని కంపెనీలు మాత్రం ఇప్పటికే డిజిటల్ విధానాన్ని అవలంబిస్తున్నాయి. ఇకపై పూర్తి స్థాయిలో డిజిటల్‌గా మార్చనున్నారు. ఎప్పటికప్పుడు మారుతున్న కేవైసీ నిబంధనల్లో భాగంగా ఈ మార్పులు చేపట్టినట్లు టెలికాం విభాగం ఓ నోటిఫికేషన్‌లో తెలిపింది. 2012 నుంచి అనుసరిస్తున్న పేపర్ విధానానికి స్వస్తి పలుకుతున్నట్లు అందులో పేర్కొంది.
డాట్ తీసుకున్న తాజా నిర్ణయం వల్ల టెలికాం కంపెనీలకు మేలు జరగనుంది. పేపర్ లెస్

విధానం వల్ల కస్టమర్‌ను చేర్చుకునేందుకు ఆయా కంపెనీలకు అయ్యే ఖర్చు తగ్గుతుందని పరిశ్రమ వర్గాలు చెప్తున్నాయి. ఇకపై ఆయా కంపెనీలు ఇకపై పూర్తిగా మొబైల్ ద్వారానే ఈ ప్రక్రియను పూర్తి చేయనున్నారు. అలాగే సిమ్ కార్డు మోసాలు సైతం అరికట్టొచ్చని కేంద్రం భావిస్తోంది. సిమ్ కార్డుల ద్వారా జరిగే మోసాలను అరికట్టేందుకు కేంద్రం ఇటీవల తీసుకున్న కొన్ని చర్యల్లో భాగంగా కొత్తగా ఈ డిజిటల్ విధానాన్ని తీసుకొచ్చింది.

## హజ్ యాత్రికులకు గుడ్ న్యూస్.

ఆంధ్ర ప్రగతి అమరావతి డిసెంబర్ 06:
ఏపీ నుంచి హజ్ కు వెళ్లే యాత్రికులు ఈ నెల 20లోపు ఆన్ లైన్ లో తమ దరఖాస్తులు సమర్పించాలని హజ్ కమిటీ ఛైర్మన్ గౌస్ లాజామ్ తెలిపారు. అప్పుడే పుట్టిన పిల్లల నుంచి 70ఏళ్ల వయసు గలవారు యాత్రకు అర్హులని చెప్పారు. జిల్లాల్లోని హజ్ సొసైటీల్లో వలంటీర్లను సంప్రదించి అప్లై చేసుకోవాలని చెప్పారు. మే 9 నుంచి జూన్ 20 వరకు విడతల వారీగా యాత్ర ఉంటుందన్నారు. ఏప్రిల్ 24లోపు పాస్ పోర్టులు సమర్పించాలని కోరారు.

## చంద్రబాబుతో పవన్ భేటి.

ఆంధ్ర ప్రగతి హైదరాబాద్ డిసెంబర్ 06:
తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబుతో జనసేన నాయకుడు పవన్ కళ్యాణ్ భేటీ అయ్యారు. హైదరాబాద్ లోని చంద్రబాబు నివాసంలో పవన్ కళ్యాణ్ చంద్రబాబును కలిశారు. ప్రస్తుత ఏపీ రాజకీయాలపై చర్చించుకున్నట్లు తెలుస్తోంది. ఈయనతో పాటూ నాదెండ్ల మనోహర్ కూడా పాల్గొనడం కాస్త ఆసక్తి రేపుతోంది. టీడీపీ-జనసేన ఉమ్మడి మేనిఫెస్టోపై నవంబర్ 4న వీరిద్దరూ సమావేశమయ్యారు. తరచూ సమావేశమై పొత్తు ప్రక్రియ వేగవంతం చేయాలని నిర్ణయించుకున్నారు. దానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని గతంలో ఇరువురు నేతలు నిర్ణయించారు. ఈ నేపథ్యంలోనే బుధవారం మరోసారి చంద్రబాబు, పవన్ భేటీ జరిగినట్లు తెలుస్తోంది. చంద్రబాబు స్కిల్ డెవలప్మెంట్ స్కాములో అరెస్ట్ అయి బెయిల్ మీద బయటకు వచ్చిన తరువాత ఇలా వరుస భేటీలు జరగడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారి తీస్తోంది. దాదాపు గంటపాటూ ఇరువురి మధ్య చర్చలు జరిగింది.

# ఏపీలో జనసేనతో పొత్తుపై బీజేపీ నేత సంచలన వ్యాఖ్యలు.

ఆంధ్ర ప్రగతి అమరావతి డిసెంబర్ 06:
ఏపీలో జనసేనతో పొత్తులపై బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో జనసేన ఓడిపోయినంత మాత్రాన.. ఏపీలో జనసేనను తక్కువగా అంచనా వేయలేమన్నారు. జనసేనతో బీజేపీ పొత్తు కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఏపీ లో కూడా బీజేపీ, జనసేన కు మంచి ఫలితాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. మా వ్యూహం మాకు ఉంది.. దాని ప్రకారమే ముందుకెళ్తాం అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్‌కు టీడీపీ మద్దతిచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ గెలవాలని టీడీపీ సోషల్ మీడియాలో ప్రచారం కూడా చేసిందని చెప్పారు. తెలంగాణ ఎన్నికల్లో తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీలు కలిసి బీజేపీ-జనసేన పార్టీలకు వ్యతిరేకంగా పని చేయడం రాజకీయ తప్పిదం అన్నారు. ఏపీలో కూడా టీడీపీ.. కాంగ్రెస్‌తో కలిసి వెళ్తుందేమో! అని సరికొత్త అంశాన్ని తెరపైకి తెచ్చారు. మా పార్టీ పొత్తుల అంశంపై జాతీయ నేతలు నిర్ణయం తీసుకుటారన్నారు బీజేపీ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి.
అలాగే విగ్రహ రాజకీయాలపై స్పందించారు. అనంతపురంలో టిప్పు సుల్తాన్ విగ్రహం ఏర్పాటు రాజకీయ దుమారం రేపుతోంది. టిప్పు సుల్తాన్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి తీరుతామని వైసీపీ అంటుంటే.. అడ్డుకుని తీరుతామని బీజేపీ తెగేసి చెబుతోంది. టిప్పు సుల్తాన్ విగ్రహ ఏర్పాటు చేయాలనుకునే వారిపై కేసులు నమోదు చేయాలని జిల్లా ఎస్పీకి విజ్ఞప్తి చేశారు బీజేపీ నేతలు. ఎవరికి వారే పంతానికి వెళ్తుండటంతో.. ఎప్పుడేం జరుగుతుందోనన్న ఆందోళన మొదలైంది.
అనంతపురం జిల్లా కేంద్రంలో సప్తగిరి సర్కిల్‌లో టిప్పు సుల్తాన్ విగ్రహ ఏర్పాటుకు వైసీపీ నేతలు పూజలు చేశారు. ఈ కార్యక్రమాన్ని బీజేపీ పూర్తిగా వ్యతిరేకించింది. హిందూ సంస్కృతిని రూపుమాపేందుకు టిప్పు సుల్తాన్ హిందువులపై దాడి చేశారని.. అలాంటి వ్యక్తి విగ్రహాన్ని నగరంలో ఏర్పాటు చేయడమేంటని ప్రశ్నిస్తోంది. మరోవైపు టిప్పు సుల్తాన్ విగ్రహ ఏర్పాటుపై వెనక్కి తగ్గబోమన్నారు వైసీపీ నేతలు. ఇప్పటికైతే ఆయన విగ్రహ ఏర్పాటుకి పూజలు మాత్రమే జరిగాయి. మరి అంతటితో ఆగుతుందా.. లేదంటే వ్యవహారం ముందుకెళ్తుందా? ఇరువర్గాల పంతాలు, పట్టింపులతో పోలీసులు ఎలా వ్యవహరిస్తారన్నది చూడాలి.

## సోనియా గాంధీతో రేవంత్ భేటీ.

ఆంధ్ర ప్రగతి న్యూఢిల్లీ డిసెంబర్ 06:
తెలంగాణ కొత్త ముఖ్యమంత్రిగా ఎంపికైన పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. ఈ సాయంత్రానికి ఆయన హైదరాబాద్‌కు చేరుకుంటారు. గురువారం లాల్ బహదూర్ స్టేడియంలో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారు. ఆయనతో పాటు కొందరు మంత్రులు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. బుధవారం ఉదయం రేవంత్ రెడ్డి.. పార్టీ సీనియర్ నాయకురాలు సోనియా గాంధీ నివాసానికి వెళ్లారు. మర్యాదపూరకంగా ఆమెను కలిశారు. తన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రావాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రిగా తన పేరును ఖరారు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్‌లో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అభ్యర్థిత్వం పట్ల కొంత వ్యతిరేకత ఎదురైనప్పటికీ.. సోనియా గాంధీ గానీ, రాహుల్ గాంధీ గానీ.. ఆయనపైనే నమ్మకం ఉంచారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీని విజయ తీరాలకు చేర్చాల్సిన బాధ్యతను భుజాలపై ఉంచారు. వారి నమ్మకాన్ని వమ్ము కానివ్వలేదు రేవంత్ రెడ్డి. పార్టీకి ఘన విజయాన్ని అందించారు. అదే భరోసాతో- ముఖ్యమంత్రి స్థానాన్ని కూడా రేవంత్ రెడ్డికే అప్పగించింది కాంగ్రెస్ అధిష్ఠానం. సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ పార్టీలో పని చేస్తోన్న మల్లు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి సీనియర్లు అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ- రేవంత్ రెడ్డి వైపే మొగ్గు చూపింది. రేవంత్ అభ్యర్థన మేరకు గురువారం లాల్ బహదూర్ స్టేడియంలో జరిగే రేవంత్ ప్రమాణ స్వీకారోత్సవానికి సోనియా గాంధీ హాజరయ్యే అవకాశం ఉంది. ఆమెతో పాటు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్.. తదితరులు రానున్నారు.

# భారత్ మరో విజయం..

## -జాబిల్లి కక్ష్య నుంచి భూ కక్ష్య దిశగా ప్రొపల్షన్ మాడ్యుల్..!

ఆంధ్ర ప్రగతి న్యూఢిల్లీ డిసెంబర్ 06:
చంద్రయాన్-3 ప్రాజెక్టులో భాగంగా భారత అంతరిక్ష సంస్థ ఇస్రో మరో కీలక ప్రయోగాన్ని విజయవంతంగా మొదలుపెట్టింది. చంద్రుడి కక్ష్యలోకి పరికరాలను పంపిన ఇస్రో.. ఇప్పుడు వాటిని వెనక్కి తీసుకురావడంపై దృష్టిపెట్టింది. ఇటీవల చంద్రయాన్-3లో భాగంగా ప్రయోగించిన ప్రొపల్షన్ మాడ్యుల్‌ను తాజాగా జాబిల్లి కక్ష్య నుంచి తిరిగి భూకక్ష్య వైపు మళ్లించినట్లు ఇస్రో ప్రకటించింది. దీంతో ఈ ప్రాజెక్టు అనుకున్న దాని కంటే అధిక ఫలితాలను భారత్‌కు అందించినట్లైంది. తాజాగా దీనికి సంబంధించిన సమాచారాన్ని ఇస్రో ట్వీట్ చేసింది. కక్ష్య పొడిగింపు, ట్రాన్స్ ఎర్త్ ఇంజెక్షన్ విన్యాసాలతో దీనిని పూర్తిచేసినట్లు వెల్లడించింది.
భారత్ ప్రొపల్షన్ మాడ్యుల్ మార్గాన్ని తెలివిగా ప్లాన్ చేయడంతో.. దాదాపు 100 కిలోల ఇంధనం దీనిలో మిగిలింది. దీనిని వాడుకొని మరికొన్ని పరిశోధనలు పూర్తిచేశారు. అనంతరం చంద్రుడి కక్ష్య నుంచి దీని మార్గాన్ని భూకక్ష్య వైపు మళ్లించారు. దీనిపై ఉన్న షేప్ పేలోడ్ భూమిపై పరిశోధనలు నిర్వహించనుంది. ఇది 36,000 కిలోమీటర్ల ఎత్తులో భూమి జియో బెల్ట్‌లోకి ప్రవేశించే సమయంలో, దిగువ కక్ష్యలోకి వచ్చే సమయంలో ఉపగ్రహాలను ఢీకొనకుండా అక్టోబర్‌లోనే పక్కగా ప్లాన్ చేశారు.
చంద్రయాన్-3లోని మూడు ప్రధాన భాగాల్లో ప్రొపల్షన్ మాడ్యుల్ కూడా ఒకటి. ఇది కాకుండా ల్యాండర్ మాడ్యుల్, రోవర్ ఉన్నాయి. ఇక ప్రొపల్షన్ మాడ్యుల్‌తో ల్యాండర్ మాడ్యుల్ అనుసంధానమై ఉంటుంది. ఇది వాహకనౌక నుంచి విడిపోయి, ల్యాండర్ మాడ్యుల్‌ను చంద్రుడికి 100 కి.మీ. సమీపం వరకు తీసుకెళ్లింది. ఆ తర్వాత ప్రొపల్షన్ మాడ్యుల్ నుంచి ల్యాండర్ మాడ్యుల్ విడిపోయింది. ప్రొపల్షన్ మాడ్యుల్ కొన్ని నెలల పాటు కక్ష్యలోనే ఉంది. దీనిలోని పరికరం సాయంతో సమాచారాన్ని సేకరించి శాస్త్రవేత్తలకు పంపింది.



# తాతిరెడ్డి తులసిరెడ్డి ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 06:
భారతరాజ్యాంగ నిర్మాత, ప్రపంచమేధావి, దళిత, గిరిజన, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 67 వ వర్ధంతి సందర్భంగా తాతిరెడ్డి తులసి రెడ్డి కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది తెలుగుదేశం పార్టీ నాయకుడు తాతి రెడ్డి తులసి రెడ్డి , న్యాయవాదులు ఎం కృపావతి, సంగీత, ఏ .బ్యూల , జెడ్ వి సుబ్బయ్య, కె.వి.రమణ, ఏ పురుషోత్తం, పీకే నాగమల్లేశ్వర్, ఎస్ మద్దిలేటి రెడ్డి, డా.జి. బాలస్వామి ,డి మధు జీవన్ కుమార్, తదితర న్యాయవాదులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దండోరాఎమ్మార్పీఎస్ నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏ.సీ వెంకటసుబ్బయ్య, దండోరా ఎంఆర్పిఎస్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు ఎన్ లక్ష్మణ్, బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మంజుల సుబ్బరాయుడు, మాల మహానాడు రాష్ట్ర నాయకులు చెన్నయ్య తదితరులు ఆమహనీయునికి ఘన నివాళలర్పించడం జరిగింది. ఈ సందర్భంగా తాతిరెడ్డి తులసిరెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని నంద్యాల పట్టణంలో ప్రధాన కూడలిలో పెట్టడంలో పాలకులు విఫలమయ్యారు ఇలాంటి పాలకులు ఆమహానుభావుడికి ముసుగు తొలగించకుండా కాంస్య విగ్రహమును అలానే ఉంచడం సిగ్గుచేటు అన్నారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి ప్రధాన కూడలిలో ఎత్తైన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. అదేవిధంగా నంద్యాలలోని



స్వాతంత్ర సమరయోధుల వారి విగ్రహాలు కూడా ఏర్పాటు చేస్తామని అందులో నంద్యాల గాంధీగా పేరు ప్రఖ్యాతులు పొందిన ఖాదర్బాదు నర్సింగరావు దంపతుల నిలువెత్తు విగ్రహాలను మున్సిపల్ హైస్కూల్ నందు ఏర్పాటు చేస్తామన్నారు. అదేవిధంగా శాసనమండలి సభ్యులు స్వాతంత్ర సమరయోధులు నివర్తి వెంకటసుబ్బయ్య గారి దంపతుల విగ్రహాలను రైతు బజార్ పార్కు నందు నిలువెత్తు విగ్రహాలు ఏర్పాటు చేస్తామని, అదేవిధంగా నంద్యాల అభివృద్ధి కోసం పాటుపడిన మహానుభావులైన నంద్యాల పార్లమెంటు నుంచి ప్రాతినిధ్యం వహించిన దివంగత నేత పివి నరసింహారావు గారి విగ్రహమును నంద్యాల రైల్వే స్టేషన్ నందు ఏర్పాటు చేస్తామన్నారు, 1977లో నీలం సంజీవరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తూ నంద్యాల నుంచి రాష్ట్రపతి అయ్యారు ఆయన విగ్రహమును, మరియు మొట్టమొదటి దళిత ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య విగ్రహమును, పెండకంటి వెంకటసుబ్బయ్య విగ్రహమును, పాలిటెక్నిక్ కాలేజీకి 15 ఎకరాలు స్థలం ఇచ్చిన దాతల నిలువెత్తు విగ్రహములను, మరియు ప్రభుత్వ డిగ్రీ కాలేజీకి స్థలం ఇచ్చిన దాతల దంపతుల నిలువెత్తు విగ్రహాలను ఏర్పాటు చేస్తామన్నారు అదేవిధంగా పద్మావతి నగర్లో మహానుభావులు విగ్రహాలను సాహిత్య రంగంలో పేరు ప్రఖ్యాతులు పొందిన విగ్రహాలను ఏర్పాటు చేస్తామన్నారు. మాజీ ముఖ్యమంత్రివర్యులు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు గారు హైదరాబాదు నగరంలో ట్యాంక్ బండ్ మీద ఏర్పాటు చేసినటువంటి మహానుభావుల విగ్రహాల అన్నిటిని ఏర్పాటు చేయుటకు పట్టణంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులను వివిధ ప్రజా సంఘాల వేదికలను సమన్వయపరిచి ఈ విషయంపై నిర్ణయం తీసుకొని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు ప్రతిపక్ష నాయకులు గౌరవ నారా చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకెళ్లి నంద్యాల అభివృద్ధికి పాటుపడుతామని అన్నారు

# డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టలేని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు.

**-సిపిఐ యంయల్ ఆర్ ఐ పార్టీ జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్**

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 06: డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యారని సిపిఐ యంయల్ ఆర్ ఐ పార్టీ జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్ యస్సి యస్టి బిసి మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వంకిరి రామచంద్రుడు అఖిల భారత విప్లవ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి గురువర్ధన్ లు ఆరోపించారు. అనంతరం నంద్యాల పట్టణంలోని బొమ్మలసత్రం లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పై నాయకులు మాట్లాడుతూ కేంద్రం లోను రాష్ట్రంలోని అధికారంలో ఉన్న ప్రభుత్వాలు యస్సి యస్టి మైనారిటీల పైన దాడులు మహిళల పైన హత్యలు అత్యాచారాలు ఎక్కువైతున్న వాటిని అరికట్టడంలో పూర్తిగా విఫలమయ్యారని అంబేద్కర్ కి నివాళులు అంటే యస్సి యస్టి బిసి మైనారిటీల పట్ల వివక్షత తొలిగిన నాడే నిజమైన నివాళులు అర్పించిన వారవుతారని పైనాయకులన్నారు.

# బాబా సాహెబ్ కు ఘన నివాళులర్పించిన ఎన్.ఎమ్.డి ఫిరోజ్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్06:
నంద్యాల పట్టణంలోని టీడీపీ కార్యాలయం నందు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎమ్.డి ఫిరోజ్ ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ బడుగు బలహీన ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన బాబా సాహెబ్ అంబేద్కర్ చేసిన సేవలను మారువలేనివని ఆమహనీయుని అడుగుజాడల్లో నడుస్తూ తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తుందని పేర్కొన్నారు అణగారిన వర్గాల ప్రయోజనాలకు మద్దతు ఇవ్వడంతో భారత రాజకీయాల్లో అత్యంత ముఖ్యమైన వ్యక్తుల్లో ఒకరిగా అంబేద్కర్ నిల్చారని అంబేద్కర్ గొప్ప ఆర్థిక వేత్త, న్యాయ నిపుణుడని కొనియాడారు. ఆయన అణిచివేతకు వ్యతిరేకంగా స్వేచ్ఛ స్వతంత్రం పోరాడిన ధీరుడని మనందరం ఆయన బాటలో నడవాలని పిలునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు న్యాయవాది ప్రసాద్ రెడ్డి.తిమ్మయ్య. కామిని మల్లిఖార్జున.బుగ్గ రాముడు.పల్లె వెంకట సుబ్బయ్య.ఉప్పరి సుబ్రహ్మణ్యం.అనుపురి ఈశ్వర్.షాకిర్ ఆయుబ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమస్యలపై ప్రభుత్వం కళ్లు తెరవాలి.

**-ప్రభుత్వం కళ్ళు తెరిపించాలని**

**డా//అంబేద్కర్ కు విగ్రహానికి వినతి పత్రం**

ఆంధ్ర ప్రగతి డోన్ డిసెంబర్ 06:
అంగన్వాడీల సమస్యలపై గత నాలుగున్నర సంవత్సరాల పాటు అనేక రూపాల్లో ఆందోళనలు చేసినా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఈ నెల 8వ తేదీ నుండి జరిగే నిరవధిక సమ్మెతో నైనా కళ్ళు తెరవాలని సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు జి.షేబారాణి,నాయకులు సులోచన,సిఐటియు పట్టణ కార్యదర్శి టి.శివరాం,మండల అధ్యక్షుడు పి.రామాంజనేయులు, కోశాధికారి బి.నాగమద్దయ్య, పిఎన్ఆర్ జిల్లా కార్యదర్శి కోయిలకొండ నాగరాజు, నాగన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో జరిగిన అంగన్వాడీల ప్రాజెక్టు సమావేశంలో వారు మాట్లాడారు.ఈ మేరకు ప్రభుత్వం కళ్లు తెరిపించాలని కోరుతూ స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్ ఎదుట ఉన్న డాక్టర్//అంబేద్కర్ గారి విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గర్భవతులు,బాలింతలు,సున్నా నుండి 6 సంవత్సరాల లోపు పిల్లలకు అంగన్వాడీ వర్కర్లు,మినీ వర్కర్లు,హెల్పర్లు అనేక సేవలు అందిస్తున్నా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనాలు కూడా చెల్లించడం లేదని.నిరంతరం నిత్యావసర సరుకుల ధరలు,పెట్రోల్,డీజల్,గ్యాస్,ఆర్టీసీ,రైల్వే ధరలు పెరుగుతూ ఉన్నాయని,వేతనాలు మాత్రం పెరగడం లేదని.అంగన్వాడీ వర్కర్లు మినీ వర్కర్లు,హెల్పర్లు ప్రస్తుతం ఇస్తున్న గౌరవ వేతనాలతో జీవనం గడపడం కష్టంగా ఉందని.అంతే కాకుండా అంగన్వాడి సెంటర్ల నిర్వహణకు సంబంధించిన బిల్లులన్నీ సకాలంలో చెల్లించక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు.తెలంగాణా కంటే రూ.1000/–లు ఎక్కువ వేతనం ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి హామి నెరవేరలేదని,2022 లోనే సుప్రీంకోర్టు అంగన్వాడీలకి గ్రాట్యూటీ అమలు చెయ్యాలని తీర్పునిచ్చిందని మన రాష్ట్రంలో గ్రాట్యూటీ అమలు చెయ్యటం లేదన్నారు.గత 46 సం?ల నుండి పనిచేస్తున్న అంగన్వాడీలు కనీసం సర్వీసులో ఉండి చనిపోతే మట్టి ఖర్చులు కూడా ఇవ్వటం లేదని.ప్రభుత్వం అందరికీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కూడా అంగన్వాడీలకి అమలు చెయ్యటం లేదన్నారు.అంగన్వాడీ సెంటర్ల నిర్వహణకు వివిధ రకాల యాప్లు తెచ్చారని.ఫోన్లు సక్రమంగా పని

చెయ్యటం లేదని,ఏజెన్సీ,మారుమూల ప్రాంతాల్లో నెట్ సిగ్నల్ ఉండటం లేదని.దీని వలన అంగన్వాడీలు మానసిక వత్తిళ్లకు గురి అవుతున్నారన్నారు.ఈ పరిస్థితుల్లో అంగన్వాడీలు దశలవారీగా అనేక ఆందోళనలు చేసినా అధికారులతో చర్చలు జరిపినా సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదన్నారు.ఈ నేపథ్యంలో క్రింది డిమాండ్స్ పరిష్కారం కోసం డిశంబర్ 8 నుండి సెంటర్లని మూసివేసి నిరవధికంగా సమ్మె చేయాలని అన్ని కార్మిక సంఘాలు నిర్ణయించాయి అన్నారు. సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సుమలత,రహమద్ బి, నాగలక్ష్మి,రాజేశ్వరి,లక్ష్మీదేవి, గుల్జార్,శ్రీలత,లక్ష్మీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణకు సహకరించండి.

**-క్లెయిమ్స్, అభ్యంతరాలపై ఉద్దేశపూర్వక ఫిర్యాదులు స్వీకరించం.**

**-1950 ప్రజా ప్రాతినిధ్య చట్టం సెక్షన్ 31 ప్రకారం శిక్షార్హులు.**

**-జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, డిసెంబర్ 06:
ఓటర్ల జాబితాలో నమోదు, సవరణలకు సంబంధించి క్లెయిమ్స్, అభ్యంతరాలను ఈ నెల 9వ తేదీ వరకు స్వీకరిస్తామని.... ఇందుకు సంబంధించి రాజకీయ పార్టీలు ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణకు సహకరించాలని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ పేర్కొన్నారు.బుధవారం కలెక్టరేట్లోనే వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ప్రత్యేక ఓటర్ల సవరణ – 2024, క్లెయిమ్స్, అభ్యంతరాలు తదితర అంశాలపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈ నెల 9వ తేదీ వరకు ఓటర్ల సవరణకు సంబంధించి క్లెయిమ్స్, అభ్యంతరాలు స్వీకరిస్తామని... వచ్చిన దరఖాస్తులన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించి ఓటర్ల జాబితాలో పొందుపరిచి జనవరి 5వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రకటిస్తామన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 34,912 అన్ని రకాల ఫార్మ్స్ పెండింగులో ఉన్నాయని వీటన్నింటినీ పరిశీలించి జాబితాలో నమోదు చేస్తామన్నారు. అన్ని నియోజకవర్గాల్లో ప్రతివారం ఓటర్ల జాబితాపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహిస్తున్నారన్నారు. ఈనెల 2,3 తేదీలలో ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమం ద్వారా 10,800 దరఖాస్తులు స్వీకరించామన్నారు. ఎన్నికల సంఘం సూచించిన సాఫ్ట్వేర్ ద్వారా ఫోటో మిస్ మ్యాచింగ్ చిరునామా తదితర అంశాలను పరిశీలించి సరిచేస్తున్నామన్నారు.
క్షేత్రస్థాయిలో విచారణకు వెళ్ళినప్పుడు అన్ని రాజకీయ పార్టీలు బూత్ స్థాయి ఏజెంట్లను పంపించి స్వచ్ఛమైన ఓటర్ల జాబితాకు తోడ్పాటు అందించాలని కలెక్టర్ కోరారు. ఓటర్ల సవరణకు సంబంధించి బల్క్ గా దరఖాస్తులు ఇస్తే స్వీకరించమని... అలాగే క్లెయిమ్స్, అభ్యంతరాలపై ఉద్దేశపూర్వక ఫిర్యాదులు ఇస్తే సంబంధిత వ్యక్తులపై 1950 ప్రజా ప్రాతినిధ్య చట్టం సెక్షన్ 31 ప్రకారం చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఓటర్ల జాబితాలో డూప్లికేట్, డెత్ ఓటర్లకు సంబంధించి సంబంధిత నియోజకవర్గాల ఈఆర్ఓలు సర్టిఫికెట్ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. జిల్లాకు 30 వేల ఎపిక్ కార్డ్స్ వచ్చాయని, ఇంకా 90,000 ఎపిక్ కార్డ్స్ రావాల్సి ఉందన్నారు. ఎన్నికల సమాచారం కొరకు కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశామన్నారు.
ఈ సమావేశంలో వైయస్సార్ పార్టీ తరఫున జాకీర్ హుస్సేన్, కాంగ్రెస్ పార్టీ తరఫున సయ్యద్ రియాజ్ భాష, తెలుగుదేశం పార్టీ తరఫున శివరామిరెడ్డి, మధు సుధాకర్ లు, అన్ని నియోజకవర్గాల ఈఆర్వోలు స్పెషల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# తుఫానులో దెబ్బతిన్న ప్రతి రైతును ఆదుకుంటాం.

ఈశాన్య తెలంగాణవైపు పయనిస్తున్న వాయుగుండం, రాబోయే 24 గంటల పాటూ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం, ఏపీ, తమిళనాడుల్లో కొనసాగుతున్న సహాయక చర్యలు. సమావేశంలో సీఎం జగన్ మాట్లాడుతూ..ప్రస్తుతం తుపాను బలహీనపడి అల్పపీడనంగా మారింది. తుపాను వల్ల భారీ వర్షాలు పడ్డాయి.అధికారులంతా మీమీ ప్రాంతాల్లో సాధారణ పరిస్థితులను తీసుకురావడంపై దృష్టిపెట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బాధితుల పట్ల సానుభూతితో వ్యవహరించాని కోరారు. బాధితుల స్థానంలో మనం ఉంటే.. ఎలాంటి సహాయాన్ని ఆశిస్తామో.. ఆ తరహా సహాయం వారికి అందించాలని సూచించారు. రుణ సాయం ఎక్కువైనా ఫర్వాలేదు, వారికి మంచి సహాయం అందాలని, ఇంత కష్టంలో కూడా బాగా చూసుకున్నారనే మాట రావాలని సీఎం తెలిపారు.
సీఎం జగన్ ఇంకా ఏమన్నారంటే..
పరిహారం అందించడం పట్ల సానుభూతితో ఉండండి.
దెబ్బతిన్న ఇళ్ల విషయంలో కానీ, క్యాంపుల నుంచి ప్రజలు తిరిగి వెళ్తున్న సందర్భంలో కానీ, వారికి ఇవ్వాల్సిన సహాయం వారికి ఇవ్వాలి
రేషన్ పంపిణీలో కూడా ఎలాంటి లోపం ఉండకూడదు
పంట పొలాల్లో ఉన్న వరదనీటిని పూర్తిగా తొలగించడంపై దృష్టిపెట్టాలి.
అన్నిరకాల మానవ వనరులు దీనిపై దృష్టి పెట్టండి
ధ్యాసంతా ఇప్పుడు దీనిపై పెట్టాలి.రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది.వారు అధైర్యపడాల్సిన పనిలేదుప్రతి రైతునూ ఆదుకుంటుంది
పంటల రక్షణ, తడిసిన ధాన్యాన్ని, రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేయడం దగ్గర నుంచి అన్నిరకాలుగా తోడుగా ప్రభుత్వం ఉంటుంది.
సబ్సిడీపై విత్తనాల సరఫరాకు రకాలుగాసిద్ధంకావాలి.యుద్ధప్రాతిపదికన విద్యుత్‌ను పునరుద్ధరించాలి.
రోడ్లు దెబ్బతిన్న ప్రాంతాల్లో రవాణా పునరుద్ధరణకు వెంటనే చర్యలు తీసుకోండి
దీన్నికూడా ప్రాధాన్యతగా తీసుకోండి.వర్షాలు తగ్గుముఖం పట్టిన ప్రాంతాల్లో వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్యంపై దృష్టిపెట్టండి
అధికారులంతా బాగానే పనిచేస్తున్నారు.చెట్టుకూలి చనిపోయిన కానిస్టేబుల్ కుటుంబాన్ని కూడా ప్రభుత్వం ఆదుకుంటుంది.ఆ కుటుంబానికి రూ.30 లక్షల సహాయాన్ని అందిస్తాం
విధినిర్వహణలో ఉన్న ఉద్యోగుల స్థైర్యం నిలబడేలా ప్రభుత్వం తోడుగా నిలుస్తుంది
వలంటీర్ల దగ్గర నుంచి పైస్థాయి ఉద్యోగుల వరకూ ఈ ప్రభుత్వం తోడుగా నిలుస్తుంది
వారిలో ఆత్మస్థైర్యాన్ని నిలబెట్టేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని సీఎం తెలిపారు.

# ఓటర్ల జాబితాలో సవరణకు సంబంధించిన డాక్యుమెంట్లను ఫైల్ చేయండి.

## -బిఎల్ఓలను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్.

ఆంధ్ర ప్రగతి ఆళ్ళగడ్డ/నంద్యాల, డిసెంబర్ 06:
ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమం ద్వారా స్వీకరించిన దరఖాస్తులను ఎన్నికల సంఘం సూచించిన ధ్రువపత్రాలు సమర్పించిన పిదపనే ఓటర్ల జాబితాలో నమోదు చేస్తూ సంబంధిత పత్రాలను ఫైల్ చేయాలని జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్ బూతు స్థాయి అధికారులను ఆదేశించారు.బుధవారం ఆళ్లగడ్డ మండలం తాసిల్దార్ కార్యాలయంలో ఓటర్ల జాబితాలో కొత్తగా నమోదుకు ఫార్మ్ 6, తొలగింపులకు ఫార్మ్ 7 , మార్పులు చేర్పులకు ఫార్మ్ 8 దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ చెక్ లిస్ట్ ప్రకారం సంబంధిత డాక్యుమెంట్లను ఫైల్ చేస్తూ ఓటర్ల జాబితాలో నమోదు చేయాలని బిఎల్ఓ లను ఆదేశించారు. మరణించిన ఓటర్లకు సంబంధిత ధ్రువపత్రాలను లేనిపక్షంలో పంచనామాలు నిర్వహించి సంబంధిత పత్రాలు ఫైల్ చేసుకుని ఓటర్ల జాబితాలో తొలగించాలన్నారు.ఒకే కుటుంబంలో పదిమంది ఓటర్లకు మించి ఉన్న కుటుంబాలను జాగ్రత్తగా పరిశీలించి నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఆప్లైన్లో స్వీకరించిన

దరఖాస్తులను ఎన్నికల నిబంధనల మేరకు పూర్తిస్థాయి సమాచారాన్ని ప్రొఫార్మాలో పూరించాలన్నారు. ఓటర్ల జాబితాలో ఫోటోమిస్ మ్యాచింగ్, చిరునామాలపై ఆన్లైన్లో యాప్ ద్వారా ఓపెన్ చేసి చూసి పరిశీలించారు. మండల కార్యాలయంలో పరిశీలించిన పత్రాల మేరకు సమీపంలోని ఓటర్ల ఇంటికి స్వయంగా వెళ్లి పరిశీలిస్తూ వివరాలు అడిగి తెలుసుకున్నారు.అలాగే ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల పనితీరుపై బిఎల్ఓ లకు, రాజకీయ పార్టీల నాయకులకు, ప్రజలకు అవగాహన కల్పించాలని ఎలక్షన్ సిబ్బందిని ఆదేశించారు. మార్గమధ్యంలో బడికి వెళ్ళని పిల్లలపై ఆరా తీస్తూ పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని మండల విద్యాధికారిని ఆదేశించారు. అలాగే జగనన్న విద్యా కానుక కిట్లను కూడా పంపిణీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు

# కడపలో ఇంటర్మీడియట్ ఆర్జేడీ రవికుమార్ కి వినతిపత్ర వినతి పత్రం ఇచ్చిన నేతలు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 06:
నంద్యాల నలంద జూనియర్ కాలేజీలో గత వారం రోజుల క్రిందట అక్కడ చవివే ఇంటర్మీడియట్ జూనియర్ , సీనియర్ విద్యార్థులు హాస్టల్ మెస్ లో చిన్న పాటి ఘర్షన జరగడం కారణంతో , నలంద జూనియర్ కాలేజీ యాజమాన్యం అమానుషంగా ఆరు మంది బహుజన విద్యార్థులకు తప్పు అల్లరి చేసారనే కారణంతో ఆరు మంది విద్యార్థులకు బహిరంగ శిరోముండనం , గుండు కొట్టించి, ఓ విద్యార్థిని చెయ్యి విరగగొట్టడంపై నంద్యాల జిల్లాలో విధ్యార్థి , యువజన , ప్రజా సంఘాల నేతలు గత వారం రోజుల నుండి అనేక ఆందోళనలు చేపట్టడం జరుగుతుంది. ఇందులో ప్రధానంగా విద్యార్థులకు శిరోముండనం చేయించిన నలంద జూనియర్ కాలేజీ అధినేత మహేశ్వర్ రెడ్డిని అరెస్టు చేయాలని నిరసనలు వెల్లువెత్తుతున్నాయి.
అందులో భాగంగానే బుధవారం నాడు విద్యార్థి , యువజన , ప్రజా సంఘాల నేతలు ఛలో కడప ఇంటర్మీడియట్ ఆర్జేడీ కార్యాలయం ముట్టడికి పిలుపునిచ్చి , కడప ఆర్జేడీ కార్యాలయాన్ని ముట్టడించి ధర్నా చేయడం జరిగింది.
కడపలో ఇంటర్మీడియట్ ఆర్జేడీ కార్యాలయాన్ని ముట్టడించి , ధర్నా చేయడం జరిగింది.
ఈ సందర్భంగా ఆలిండియా యూత్ లీగ్ రాష్ట్ర కార్యదర్శి రాజునాయుడు , ఏఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు ధనుంజయుడు , ఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షులు ఓబులేసు , పీ.డీ.ఎస్.యూ జిల్లా అధ్యక్షుడు రఫీ , టీఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జయరాజు , టీఎన్ఎస్ఎఫ్ నంద్యాల జిల్లా అధ్యక్షులు ముద్దం నాగ నవీన్ , ఏఐఎస్ఏ జిల్లా అధ్యక్షులు నాగార్జున , పీ.డీ.ఎస్.యూ నంద్యాల జిల్లా కార్యదర్శి రాంబాబు , ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సురేష్ , పీవైఎల్ కార్యదర్శి ఆనంద్ మాట్లాడుతూ...
నంద్యాల నలంద జూనియర్ కాలేజీ యాజమాన్యంపై



చర్యలు తీసుకొని , చిన్న పాటి తప్పులకు ఆరు మంది విద్యార్థులకు శిరోముండనం చేయించిన నలంద జూనియర్ కాలేజీ అధినేత మహేశ్వర్ రెడ్డిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి , నలంద జూనియర్ కాలేజీని సీజ్ చేయాలని వారు కోరారు.
స్పందించిన ఇంటర్మీడియట్ ఆర్డేడీ.
స్పందించిన ఇంటర్మీడియట్ ఆర్జేడీ రవికుమార్ నలంద జూనియర్ కాలేజీపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# పాణ్యం లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులు.

ఆంధ్ర ప్రగతి పాణ్యం డిసెంబర్ 06:
భారతరాజ్యాంగ నిర్మాత, ప్రపంచమేధావి, దళిత, గిరిజన, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 67 వ వర్ధంతి సందర్భంగా పాణ్యం లో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు బత్తిని ప్రతాప్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ రోజు ఎస్ఎఫ్ఐ సీనియర్ నాయకులు రాజా సతీష్ల మండలం నాయకుడు రాజా అనిత,తదితరులు కార్యక్రమంలో ఏ ఐ ఎఫ్ బి రాష్ట్ర నాయకులు వనము వెంకటాద్రి తదితరులు ఆమహనీయునికి ఘన నివాళలర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు బత్తిని ప్రతాప్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగాన్ని అవమాన పరుస్తూ ఆయన పెట్టిన నటువంటి రిజర్వేషన్లలో ఉద్యోగాలు సంపాదించుకొని ఆయనకు నివలా లు కూడా అర్పించలేని అధికారులు ఎందుకు ఉన్నారు. పాణ్యం మండలం లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఐదు ఎకరాలు కేటాయించాలి. విద్యార్థులకు ఉపయోగకరంగాఉపాధి కల్పించాలి అందులో స్థానికులకే 90% కేటాంచాలి. భారతదేశంలో ఎక్కువ శాతం దళితుల పైన జరుగుతున్నటువంటి దాడులను అరికట్టాలి. పేద బడుగు బలహీన వర్గాలకు, చెందిన ప్రకారమే చదువుకున్న నిరుద్యోగులకు వారి రిజర్వేషన్ల ప్రకారమే ఉద్యోగాలు కేటాయించాలని. రాబోయే రోజులలో యువత ముందుకు సాగేలా ఉండలని వారు కోరారు. అనంతరం వనము వెంకటాద్రి మాట్లాడుతూ., పాణ్యం నియోజకవర్గంలో కుల వివక్ష, బడుగు బలహీన వర్గాల పైనే, ఎక్కువ కేసులు నమోదు చేస్తూ దళితులను, పైకి ఎదగకుండా చూస్తున్నారు. సమాజంలో జరుగుతున్న విషయాలను ప్రజల్లోకి

తీసుకెళ్తే వారి పైన కేసులు నమోదు చేసి భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. మహిళలకు, యువకులకు విద్యార్థులకు పాణ్యం మండల కేంద్రంలో స్థానిక బస్టాండ్ ఏర్పాటు చేసి త్రాగుటకు నీరు ఏర్పాటు చెయాలి అన్నారు.ఈ కార్యక్రమం లో సమాజ్ వాది పార్టీ జిల్లా నాయకుడు శివ కృష్ణ, డిగ్రీ విద్యార్థులు పాల్గొన్నారు

# పదవ తరగతి పరీక్ష ఫీజు అధికంగా వసూలు చేస్తున్న వారి పై చర్యలు తీసుకోవాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 06:
నంద్యాల జిల్లాలో పదవ తరగతి పరీక్ష ఫీజును ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు కంటే అధికంగా వసూలు చేస్తున్నారని వాటి పై చర్యలు తీసుకోవాలని పిడియస్ యు జిల్లా అధ్యక్షులు ఎస్ఎండి రఫీ,పి.వై.ఎల్ నాయకులు ఆనంద్ డిమాండ్ చేశారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో కడప నగరంలో ఆర్జేడీ కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్ అరుణ్ కుమార్ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ,పి.వై.ఎల్ నాయకులు ఆనంద్ మాట్లాడుతూ
నిత్యం కరువు కాటకాలకు నిలయంగా ఉన్న నంద్యాల జిల్లాలో ఫీజుల దోపిడీనే కాకుండా కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాల చెందిన యాజమాన్యాలు పరీక్ష ఫీజులు కూడా ఇలా విద్యార్థులు వారి తల్లిదండ్రుల నుండి దోపిడీ చేయడం బాధాకరమన్నారు.పదవ తరగతి పరీక్ష ఫీజు ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు 125 రూపాయలయితే కానీ రాయలసీమ జిల్లాలో కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యులు పదవ తరగతి పరీక్ష ఫీజును ఒక విద్యార్థితో 1500 నుంచి 2000 రూపాయలు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు.విద్యా సంవత్సరం ప్రారంభం మొదటిలోనే విద్యార్థులకు ఇంటర్నేషనల్ స్కూల్,టెక్నో,సి బ్యాచ్ ఐకాన్,లాంటి కోర్సుల ఏర్పాటు చేసుకొని లక్షలాది రూపాయలు దోపిడీ చేశారు.
తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారులు గారు అధిక ఫీజులు వసూళ్ళు చేస్తున్న పాఠశాలలపై తనిఖీలు నిర్వహించి అలాంటి పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు.త్వరలోనే విచారణ

కమిటీ ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటామని అసిస్టెంట్ డైరెక్టర్ అరుణ్ కుమార్.హామీ ఇచ్చారు. లేని పక్షంలో పిడిఎస్ యు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్.యు కడప జిల్లా కార్యదర్శి శ్రీనాథ్ యాదవ్ పాల్గొన్నారు.

# గిరిజన ప్రజా సమాఖ్య ఆధ్వర్యంలో శాంతిరాం విద్యాసంస్థల ఎండి రఘురాం జన్మదిన వేడుకలు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 06:
శాంతిరాం విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ రఘురాం జన్మదినం సందర్భంగా బుధవారం నంద్యాల పట్టణంలోని ఎస్పీజీ గ్రౌండ్ వద్ద ఉన్న సెయింట్ లూక్స్ అందుల పాఠశాలలో దివ్యాంగులకు ఏపీ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. పాఠశాలలోని 50 మంది విద్యార్థిని విద్యార్థులకు పోషకాలతో కూడిన పోస్ట్మాహారాన్ని అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి రఘురాం గారి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు ఈ వేడుకల్లో భారీ కేక్ కట్ చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ 2019 కరోనా విపత్కరమైన పరిస్థితుల్లో ఎంతోమంది నిరుపేదలకు ఉచితంగా వైద్యం అందించి వారి ప్రాణాలను కాపాడారని గుర్తు చేశారు. అనేక రోగాలతో హాస్పిటల్కు వస్తే వెంటనే స్పందించి అత్యవసర చికిత్స అందించి ఆరోగ్యశ్రీ అయితే నేమి, ఎమర్జెన్సీ సమయాల్లో నిరుపేదలకు వైద్యం అందించి ఆదుకున్నారన్నారు. ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన గొప్ప వ్యక్తి అన్నారు.ముఖ్యంగా గిరిజనులకు ఉచితంగా వైద్యం అందించి బాసటగా నిలిచారన్నారు. వైద్యం కోసం వచ్చిన గిరిజన రోగులు డబ్బులు లేకపోయినా మానవతా హృదయంతో ఉచితంగా వైద్యం చేశారన్నారు. అందుకు కృతజ్ఞతగా ప్రతి ఏటా జన్మదిన సందర్భంగా గిరిజన ప్రజా సమాఖ్య సంఘం తరఫున ఆనవాయితీగా అన్నదాన కార్యక్రమం తో పాటు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. గిరిజనుల తరఫున మిద్దె రఘురాంకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్, వైఎస్ఆర్సిపి జోనల్ ఇన్చార్జి శంకర్ నాయక్ జిపిఎస్ నాయకులు ఏబి తండా దేవా నాయక్, యువజన నాయకుడు విక్రమ్ నాయక్, నిరంజన్, అందుల పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ప్రిన్సిపాల్ సిబ్బంది పాల్గొన్నారు.

# నాగిరెడ్డిపల్లి చెంచు కాలనీని సందర్శించిన జిల్లా కలెక్టర్.

ఆంధ్ర ప్రగతి ఆళ్ళగడ్డ/నంద్యాల, డిసెంబర్ 06:
ఆళ్లగడ్డ మండల తాసిల్దార్ కార్యాలయంలోని ఓటర్ దరఖాస్తుల పర్యవేక్షణ అనంతరం నాగిరెడ్డిపల్లి చెంచు కాలనీని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ సందర్శించారు. ఓటర్ల జాబితా ప్రకారం ఆన్లైన్ లో ఓటర్ల వివరాలను పరిశీలిస్తూ బిఎల్ఓ లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. బిఎల్ఓ లు రిజిస్టర్లు తప్పక నిర్వహిస్తూ ప్రతి అంశాన్ని రికార్డుల్లో నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. చెంచు కాలనీలో కొంతమంది గిరిజనులు తమకు ఇళ్ళు లేవని కలెక్టర్ కు మొరపెట్టుకోగా అక్కడినుండే హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ తో మాట్లాడి ఇళ్ల మంజూరుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే పడకండ్ల గ్రామంలో గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వేపై పరిశీలిస్తూ బడిఈడు పిల్లలు ఎవరైనా బయట ఉంటే పాఠశాలలో చేర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.

# బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను పాటిద్దాం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 06:
బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా స్థానిక బొమ్మల సత్రంలో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి శాసనమండలి సభ్యులు ఇసాక్ బాషా, జిల్లా రెవెన్యూ అధికారి బి .పుల్లయ్య తదితరులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.
శాసనమండలి సభ్యులు ఇసాక్ భాష మాట్లాడుతూ భారత రాజ్యాంగ ప్రదాత, మనకందరికీ స్ఫూర్తి దాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ప్రతి ఒక్కరూ ఘనంగా నివాళులు అర్పించాలన్నారు. అంబేద్కర్ ప్రవేశపెట్టిన రాజ్యాంగం వల్ల దేశంలో ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా సుభిక్షంగా ఉందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదన్నారు. ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడిచి దేశాభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. ఎన్నో అవమానాలు, ఇబ్బందులు, కష్టాలను ఎదుర్కొని పేదరికం నుండి వచ్చిన అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం కావాలన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగానే మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎస్సీ, బిసి ,ఎస్టీ మైనారిటీలకు ప్రాతినిధ్యం వహిస్తూ అందరినీ ఆర్థికంగా, సామాజికంగా ఉన్నత స్థాయిలో ఉంచాలని ఎన్నో పథకాలను ప్రవేశపెట్టారన్నారు.
జిల్లా రెవెన్యూ అధికారి బి.పుల్లయ్య మాట్లాడుతూ బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించడం జరిగిందన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ గారి ఆశయాలను కొనసాగించడానికి మనమందరం పునరంకితం కావాలని ఆయన కోరారు.

# అస్తమించని సూర్యుడు అంబేద్కర్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 06:
నవభారత నిర్మాత డా.బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రపంచ మేధావులలో అగ్రగన్యులు భారతదేశ పునర్నిర్మాణ దృష్టితో రాజ్యాంగాన్ని రూపొందించిన మేధావి అస్తమించని సూర్యుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని దళిత హక్కుల పోరాట సమితి డి హెచ్ పి ఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు కే ప్రసాద్ నంద్యాల జిల్లా అధ్యక్షులు ఇ.చెన్నయ్య పేర్కొన్నారు. పీడిత వర్గాల ప్రతినిధి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని ఈరోజు దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్) ఆధ్వర్యంలో నంద్యాల బొమ్మల సత్రంలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగిందని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కె ప్రసాద్ జిల్లా అధ్యక్షులు ఇ చెన్నయ్య నాయకులు బాలస్వామి సురేష్ మహేష్ లు తెలిపారు.అనంతరం పై నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని నేటి పాలకులు తూట్లు పొడుస్తున్నారని

అదేవిధంగా ఎస్సీ ఎస్టి సబ్ ప్లాన్ నిధులను పాలకులు పక్క దారి మల్లిస్తూ వారికి అన్యాయం చేస్తున్నారని అన్నారు ఈరోజు మహానుభావుని వర్ధంతిని ఘనంగా నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు.

# ఘనంగా 61వ హోంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు.

**-నైపుణ్యతను పెంచుకోవాలి పోలీసులకు దీటుగా విధి నిర్వహణ చేస్తున్నారు సేవలు అభినందనీయం.**

**-హోంగార్డ్స్ సంక్షేమానికి నా వంతు కృషి చేస్తా అన్నివేళలా అండగా ఉంటా. -నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి**

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 06: బుధవారం నాడు నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయం నందు 61వ హోంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ "పోలీస్ శాఖలో ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా నిశ్వార్థంగా సేవ చేస్తున్న మీకు నా జోహార్లు" అని తెలియజేశారు. పోలీసు సిబ్బందితో పోలిస్తే హోంగార్డులకు ఎన్ని సౌకర్యాలు తక్కువ ఉన్నా కూడా కొన్ని సందర్భాల్లో వారి కంటే ఎక్కువ సేవ చేస్తున్నారు. ఈ విషయంలో నంద్యాల జిల్లా పోలీస్ శాఖ తరపున హోంగార్డులకు అభినందనలు తెలిపారు. హోంగార్డ్స్ నంద్యాల జిల్లా 496 హోం గార్డ్స్ మంది శాంతి భద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, క్రైమ్ నియంత్రణ, లా %డ% ఆర్డర్స్ డ్యూటీ, డ్రైవర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల యందు, దేవాలయాల యందు భద్రత కొరకు మరియు టెక్నికల్ కెటగిరీల యందు పనిచేయుచున్నారు మరియు పోలీస్ స్టేషన్లలో సిబ్బంది కొరత ఉండడం వల్ల వారితో సమానంగా హోంగార్డులు విధులను కూడా నిర్వహిస్తున్నారు. విధి నిర్వహణలో ఎన్ని ఒడిదుడుకులు ఉన్నా కూడా ఎక్కడ కూడా రాజీ పడకుండా విధులు నిర్వహిస్తున్నందుకు మీకు నా ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు.

1962 చైనాతో యుద్ధం తర్వాత జనరల్ కరియప్ప సేవా దళాలుగా మరియు ఇన్ఫార్మర్ వ్యవస్థగా ఉన్నటువంటి దళాలను కేంద్రీకృతం చేసి దేశమంతటా హోంగార్డ్స్ అనే వ్యవస్థను ఎర్పాటు చేసి పోలీస్ డిపార్ట్మెంట్లో వారి యొక్క సేవలను వినియోగించుకోవాలనే ఉద్దేశంతో హోంగార్డ్స్

వ్యవస్థను ఏర్పాటు చేశారు.

యాక్సిస్ బ్యాంకు ద్వారా 3 లక్షల రూపాయలు వాయిదా పద్ధతిలో చెల్లించే వ్యక్తిగత రుణ సదుపాయం కల్పించడం జరిగింది. అలాగే దురదృష్టవశాత్తు ఎవరైనా మరణిస్తే యాక్సిడెంట్ సెంట్రల్ వెల్ఫేర్ ఫండ్ కింద 20,000/- రూపాయలు మరియు రూ.5 లక్షలు ఎక్స్ గ్రేసియా మరియు విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.10 లక్షలు ఇవ్వడం జరుగుతుంది. అంతేకాకుండా ఎవరైనా మీ తోటి సిబ్బంది ఏదైనా ప్రమాదానికి గురైనప్పుడు వాళ్లకు రావాల్సినటువంటి అన్ని సదుపాయాలు వచ్చే విధంగా తోటి సిబ్బంది మరియు అధికారులు పూనుకోవాలని కోరుచున్నానన్నారు.

హోంగార్డ్స్ పిల్లలకు జిల్లాలోని దాదాపు అన్నీ స్కూల్స్ నందు దాదాపు 20% ఫీజ్ తగ్గించే విదంగా స్కూల్ యాజమాన్యంతో మాట్లాడి ఫీజ్ రాయితీ ఇప్పించడం జరిగిందన్నారు. ముఖ్యంగా పోలీస్ కానిస్టేబుల్ నియామకాల్లో కూడా వయోపరిమితి 37 సం.ల వరకు, రిజర్వేషన్ శాతం కల్పించడం జరిగింది. కావున అర్హత గల హోంగార్డ్స్ అందరూ ఏదైనా ఉద్యోగావకాశాలు వచ్చినప్పుడు అందులో ప్రతిభ చూపి మరింత ఉన్నత స్థాయికి వెళ్లాలని

ఆశిస్తున్నానని, అలాగే ఇప్పటివరకు చేసిన సేవలు కన్నా భవిష్యత్తులో ఇంకా మెరుగైన సేవలను పోలీస్ శాఖకు అందించి జిల్లాకు మరింత మంచి పేరు తీసుకు వస్తారని ఆశిస్తూ మరొక్కసారి హోంగార్డుల నిస్వార్థ సేవలకు జోహార్లు తెలియజేశారు.

అలాగే ఈ సంవత్సర కాలంలో విధి నిర్వహణలో వివిధ కారణాల వలన మరణించిన హోంగార్డ్స్ కుటుంబ సభ్యులకు ప్రభుత్వ పరంగా వచ్చే అన్ని ప్రయోజనాలను అందించడంతో పాటు కారుణ్య నియామకాల ద్వారా వారి కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగాన్ని ఇవ్వడం కూడా జరిగిందన్నారు.

అనంతరం ఈ సంవత్సర కాలంలో పలు విభాగాలలో విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన హోంగార్డులకు ప్రశంసా పత్రాలను జిల్లా ఎస్పీ అందించి, అభినందించారు. పోలీస్ శాఖ చేపట్టిన అన్ని సంక్షేమ కార్యక్రమాలలో పోలీసులతో సమానంగా తమకు కల్పించి సమున్నత స్థానం ఇస్తున్న జిల్లా ఎస్పీకి హోంగార్డ్స్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో మరింత నూతన ఉత్సాహంతో ఎలాంటి కఠినమైన పరిస్థితులు వచ్చిన ఎదుర్కొని సమర్థవంతంగా విధులు నిర్వహిస్తామని హోంగార్డ్స్ తెలియజేశారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వద్ద వర్ధంతికుఘన నివాళులు అర్పించిన జనసేన నాయకులు.

ఆంధ్ర ప్రగతి ఆళ్ళగడ్డ డిసెంబర్ 06:

భారతరత్న డా.బి.ఆర్. అంబేద్కర్ గారి 67 వ వర్ధంతి సందర్భంగ ఆళ్ళగడ్డ నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయంలో తరఫున డా.బి.ఆర్. అంబేద్కర్ గారి చిత్రపటానికి ఘన నివాళులు నివాళులర్పించిన జనసేన పార్టీ నాయకులు ఇరిగేల సూర్యనారాయణ రెడ్డి, ఇరిగేల విశ్వనాథ రెడ్డి, ఇరిగేల ప్రతాప్ రెడ్డి, ఆళ్ళగడ్డ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త మైలరి మల్లయ్య. అనంతరం మైలేరి మల్లయ్య మీడియాతో మాట్లాడుతూ భారత స్వాతంత్ర సమర యోధులు, రాజ్యాంగ నిర్మాత, దళిత, బలహీన వర్గాల వికాసాని పాటుపడిన గొప్పవ్యక్తి న్యాయ కోవిదులు భారతరత్న, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి దేశానికి రాజ్యాంగాన్ని ఇచ్చి సామాన్యుడికి ఓటు అనే ఆయుధాన్ని ఇచ్చిన మహానేత అని అంబేద్కర్ గారి ఆశయాలను పునికి పుచ్చుకున్న వ్యక్తి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారిని అలాంటి మహనీయుల బాటలో నేటి యువత, జనసేన కార్యకర్తలు వారి పోరాటం స్ఫూర్తిని తీసుకొని రాజ్యాంగం పరిరక్షణ దిశగా పనిచేయాలని 2024లో రాబోయేది జనసేన టిడిపి ఉమ్మడి ప్రభుత్వం రాబోతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పసుల నరేంద్ర యాదవ్, డోలు రత్నమయ్య, గౌస్, భాష, తేజ, మహబూబ్ బాషా, జ్ఞాన సుందరం, రమణ, చంద్రబాబు, షరీఫ్, రాంపుల్లయ్య, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మిచౌంగ్ తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి..

**- చింతలపూడి శ్రీనివాసరావు**

పిడుగురాళ్ళ :

మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని చింతలపూడి చారిటబుల్ ట్రస్ట్, పల్నాడు హాస్పిటల్స్ వ్యవస్థాపక అధ్యక్షులు చింతలపూడి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. బుధవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఆరుగాలం చెమట చుక్కలు చిందించి వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి పండించిన పంట మరికొద్ది రోజుల్లో చేతికి వస్తుందని తమ కష్టాలు గట్టెకుతాయని ఎంతో ఆశతో ఉన్న అన్నదాతను తుఫాన్ కోలుకోని విధంగా దెబ్బతీసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే వరి, పత్తి, మిరప, తదితర పంట సాగుల కోసం వేలకు వేల రూపాయలు పెట్టిన పెట్టుబడులు వర్షం పాలై అన్నదాత కుమిలి పోతున్నాడన్నారు. ప్రభుత్వం తక్షణమే పంట నష్టాలపై అంచనాలను రూపొందించి నష్ట పరిహారం అందించాలన్నారు. అలాగే వర్షం ప్రభావంతో కొన్నిచోట్ల కల్వర్టులు అస్తవ్యస్తంగా మారాయని వాటికి వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని చింతలపూడి శ్రీనివాసరావు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## జిల్లాలో మిచౌంగ్ తుపాన్ కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

**-కశింకోట మండలం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి జెర్రిపోతుల నూకు నాయుడు.**

**మండల తెలుగుదేశం పార్టీ నాయకులు గొంతిని చిరంజీవి.డిమాండ్**

కశింకోట

. అనకాపల్లి జిల్లాలో మిచౌ%శీ%గ్ తుఫాను వల్ల గాలులు, వర్షాలు పడి పంటలు తడిసి నష్టపోతున్న రైతులకు ఎకరానికి 30 వేల రూపాయలు ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని చిరంజీవి. నూకునాయుడు. ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒక వైపున కరువు, మరొకవైపున అకాల తుఫాను వల్ల రైతులు అనేక ఇక్కట్లు పడుతున్నారని, తుఫాను సహాయక చర్యలు చేపట్టడంలో ప్రభుత్వం విఫలమైందని గత వారం రోజుల నుండి వాతావరణ శాఖ మిచౌ%శీ%గ్ తుఫాను తీవ్రత గురించి హెచ్చరికలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యగా ఎటువంటి చర్యలు తీసుకోలేదని.అలాగే వ్యవసాయ శాఖ అధికారులు కూడా నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరించారని నూకునాయుడు అన్నారు.కశింకోట మండలం లో ఏనుగు తుని.నరసింగపల్లి. చింతలపాలెం.నూతన గుంట పాలెం. గొబ్బూరు. అమీన్ సాయిబ్ పేట. నరసాపురం. అన్ని గ్రామంలో వరి చేను నేలకొరిగిందని, భారీ వర్షం పడితే ఈ పంట నీట మునిగి పాడవుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని చిరంజీవి తెలిపారు. ఈ తుఫాను ప్రభావం వల్ల గంటకు 80 కిలోమీటర్ల వేగంతో భారీ గాలులు వీస్తూ వచ్చే ఈ తుఫానుకు పెద్ద ఎత్తున నష్టం జరిగే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ చెప్పినప్పటికీ గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రతి ఒక్కరూ అలర్ట్ గా ఉండవలసిన ఈ విపత్తు పట్ల అధికారులు ప్రభుత్వం నిర్లక్ష్యం చేయటం వల్ల రైతు కష్టాన్ని వరద పాలు చేసారు , నష్ట నివారణకు యుద్ధ

ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని కోరారు ,. ఈ కార్యక్రమంలో మలసాల నానాజీ. గణేషు. భవాని. గొంతిని నూకరాజు. తెరపల్లి శ్రీను.బుదిరెడ్డి వీరి నాయుడు. తిర్రి సురేష్. మారిశెట్టి ప్రకాష్. రైతులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

సత్తెనపల్లి

ప్రపంచ మేధావి, భారతరత్న, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 67వ వర్ధంతి సందర్భంగా సత్తెనపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాబాసాహెబ్ అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు .ఆ తర్వాత మెయిన్ రోడ్ లోని అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి సత్తెనపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి జ్ఞాన్ రాజ్ పాల్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ కుల వ్యవస్థను నిర్మూలించండి, అస్పృశ్యులు సర్వతో ముఖాభివృద్ధి చెందే వరకు మన పోరాటం కొనసాగించాలి, స్వరాజ్య సాధనకంటే కుల నిర్మూలన ముఖ్యం. భారతదేశానికి ఒక శాపం వంటిది కులం వివిదరూపాలలో మనలను బానిసజాతిగా తయారు చేసింది. బహుజనులు రాజ్యాధికారం కోసం అంబేద్కర్ ఆలోచనలో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉంది. కుల నిర్మూలన సమసమాజ నిర్మాణం స్త్రీ విముక్తి, విద్యా విప్లవం, భూ పంపకం జరగటం ద్వారానే వివక్ష లేని ఆధునిక సమాజాన్ని చూడగలుగుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి మాదం శెట్టి వేదాద్రి, పల్నాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి తుమ్మలగుంట రామకృష్ణమూర్తి, మంగళ పూరి శంకర్, సేవాదళ్ నాయకులు సిద్ధల మోహన్ రావు, సత్తెనపల్లి పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు గుజ్జర్లపూడి కన్నా, కాంగ్రెస్ నాయకులు జెట్టీ శేఖర్, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ మస్తాన్వలి, షేక్ హైదర్ అలీ, బిఎస్పి నాయకులు తలతోటి కోటేశ్వరరావు, మొదలగు వారు పాల్గొన్నారు.

## సామాజిక చైతన్య దార్శనికుడు అంబేద్కర్

**-వైయస్సార్సీపీ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి**

**-మహనీయునికి నివాళులర్పించిన మంత్రి అంబటి**

సత్తెనపల్లి :

పీడిత వర్గాల సామాజిక చైతన్య దార్శనికుడు, రాజ్యాంగ రూపకర్త, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను స్మరించుకోవడం మనందరి బాధ్యతని రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు అన్నారు. బుధవారం 73వ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ముందుగా ఆయన అంబేద్కర్ చిత్రపటానికి , అనంతరం తాలూకా సెంటర్లో ఉన్న విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. పరివర్తన ఆశ్రమ పాఠశాలలో ఉన్న వృద్ధులకు, పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ శాసనసభ్యులు యర్రం వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ పోరాట నిరతి నేటి తరానికి స్ఫూర్తిదాయక మన్నారు.

కొనసాగిన కలాం చేయూత సేవా కార్యక్రమం

పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు, కలం చేయూత కార్యక్రమం వ్యవస్థాపకులు వైసీపీ నాయకులు వెలుగూరి శరత్ గారి బంధుమిత్రుల ఆధ్వర్యంలో ప్రత్యేక దినోత్సవాల్లో పేద వర్గాలకు ఆర్థిక చేయూత నిచ్చే కలాం చేయూత కొనసాగుతూనే ఉంది. బుధవారం అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని 31 వార్డు అంబేద్కర్ నగర్ కు చెందిన కస్తాల సైదమ్మకు చిరు వ్యాపార తోడ్పాటుకు నాలుగు చక్రాల తోపుడు బండిని మంత్రి అంబటి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి కలాం చేయూత కార్యక్రమం స్ఫూర్తిదాయకం అన్నారు. ఒంటరి మహిళలకు, పేదలకు ఆర్థిక భరోసా కల్పించే ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తున్న శరత్ ను ఆయన అభినందించారు. కార్యక్రమంలో మున్సిపల్

నాయకులు చల్లంచర్ల సాంబశివరావు , నియోజకవర్గ నాయకులు పక్కాల సూరిబాబు, పట్టణ పార్టీ అధ్యక్షులు సహారా మౌలాలి, ఏఎంసి చైర్మన్ పెండెం బాబురావు , వైస్ చైర్మన్లు షేక్ నాగూర్ మీరాన్, కోటేశ్వరా నాయక్, పల్నాడు జిల్లా వాణిజ్యవిభాగం అధ్యక్షులు అచ్యుత శివప్రసాద్ , ఎస్సీ సెల్ అధ్యక్షులు చిలక జైపాల్, పలువురు కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళి

సత్తనపల్లి

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సత్తనపల్లి పట్టణంలో బుధవారం ఘనంగా నిర్వహించారు తాలూకా సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి కన్నా. టిడిపి నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరగని కృషి చేసిన మహానుభావుడు డాక్టర్ .ఆర్ అంబేద్కర్ ని కన్నా అన్నారు ఆయనతో పాటు మున్సిపల్ మాజీ చైర్మన్ రామస్వామి నాయకులు చోటా శ్రీనివాసరావు. ఆతుకూరి నాగేశ్వరరావు .అంకాల ప్రభుదాసు. బండారు నాగరాజు .బొక్క సంగీతరావు .నూర్ భాషా. జానీ బాబు. అబ్దుల్ నబీ. శనగ పూల వెంకయ్య. సెనగ పూల నరసింహారావు. బలిజేపల్లి సురేష్ కుమార్. తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కంబాల వెంకటేశ్వరరావు.టిడిపి అనుబంధం సంఘాల నేతలు కార్యకర్తలు ఉన్నారు